రాగం: వసంత

తాళం: అది

వాడే వేంకటాద్రిమీద వరదైవము
పోడిమితో బొడచూపె బొడవైనదైవము

1. ఒక్కొక్కరోమకూపాన నొగి బ్రహ్మాండకోట్లు
పిక్కటిల్ల వెలుగొందే పెనుదైవము
పక్కనను తనలోని పదునాల్గులోకాలు
తొక్కి పాదానగొలిచే దొడ్డదైవము

2. సరుస శంఖచక్రాలు సరిబట్టి యసురుల
తరిగి పడవేసిన దండిదైవము
సిరి ఉరమున నించి శ్రీవేంకటేశుడై
శరణాగతులగాచే సతమైనదైవము